నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

సోమవారం 27 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 27, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 16



# దుబ్బాకను డివిజన్ చేస్తం

## గెలిపిస్తే నెలరోజుల్లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఖాయం

దుబ్బాక ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి, మంత్రి హరీశ్‌రావు

## అబద్ధాలు కావాలా? దుబ్బాక అభివృద్ధి కావాలా?

- దుబ్బాకపై సీఎం కేసీఆర్‌ది కన్నతల్లి ప్రేమ
- కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలవగానే మరిన్ని పింఛన్లు ఇస్తాం
- త్వరలో రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం..
- అసైన్డ్ భూములున్న రైతులకు పట్టాలిస్తాం..
- భూములు గుంజుకుంటమని బీజేపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారు..
- బీజేపీ నేతలవి అసత్య ఆరోపణలు
- నేడో, రేపో రైతుల ఖాతాల్లోకి రైతుబంధు సాయం
- దుబ్బాక సభలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు



లోపలి పేజీల్లో..



## ఉద్యమాల గడ్డ దుబ్బాక

- ఇక్కడి ప్రజలు చాలా విజ్ఞులు
- సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నా
- రాజకీయంగా ఎదుర్కోలేకనే..నా పై హత్యాయత్నం
- మీ అందరి దయతో కోలుకుని మీ ముందుకొచ్చా
- సీఎం కేసీఆర్ సార్ దీవెనలతో పనులన్నీ పూర్తిచేస్తా..
- దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

## అధినేతకు జనహారతి

### మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పిలుపుతో 'లక్ష'ణంగా తరలివచ్చిన సకల జనులు

- మద్దతుగా బారులు దీరిన యువత
- జాతరను తలపించిన సభా ప్రాంగణం
- సభ గ్రాండ్ సక్సెస్.. బీఆర్ఎస్ శ్రేణుల్లో నయా జోష్

దుబ్బాకలో ఆదివారం నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'కు వేలాదిగా తరలివచ్చిన ప్రజలను చూసి పోరాటాల పురిటిగడ్డ దుబ్బాక పులకించిపోయింది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపుతో పోటెత్తిన అభిమానులు, ప్రజలను చూసి బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నిండింది. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నంత సేపు ఈలలు, చప్పట్లతో సభికుల నుంచి మద్దతు వెల్లువెత్తింది. దుబ్బాక నియోజకవర్గ దారులన్నీ గులాబీమయం కాగా, సభావేదికపై కళాకారుల ఆటపాటలు, ప్రదర్శనలు కట్టిపడేశాయి.

*– సిద్దిపేట, (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ దుబ్బాక/ దుబ్బాక టౌన్, నవంబర్ 26*



- దుబ్బాక మీద నాకు ప్రేమ ఉంటది.. దుబ్బాక నాది
- మన నెత్తిమీద మల్లన్నసాగర్ కుండలాగ ఉంది..
- నియోజకవర్గంలో 1,75,000 ఎకరాలకు సాగునీరు
- నాడు కూడవెల్లి వాగు ఎట్లుండే... ఇవాళ ఎట్లున్నది..
- మండుటెండల్లో మత్తళ్లు దుంకుతున్నాయి..
- బీజేపీ వాళ్లు కొత్త నాటకాలకు తెరతీశారు..
- బీజేపీకి ఓటేస్తే మోరిలో వేసినట్లే
- అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి హక్కులు కల్పిస్తాం..
- ఆలయాలన్నీ బాగు చేసుకుందాం..
- మీరంతా బాగా ఆలోచన చేయాలి
- దుబ్బాక తలరాతను మార్చే ఎన్నిక ఇది..
- ప్రభాకర్‌రెడ్డి చీమకు కూడా హాని చేయలేదు.
- దుబ్బాక సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది
- దుబ్బాక ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

లోపలి పేజీల్లో..

'దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి. గెలిచిన నెల రోజుల్లో దుబ్బాకను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తాం'..అని సీఎం కేసీఆర్ అన్నారు. దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రజా ఆశ్వీరాద సభ నిర్వహించారు. ఈ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. దుబ్బాకతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. ఇవాళ ఇక్కడ నిలబడి మాట్లాడుతున్నానంటే, సీఎం స్థాయికి ఎదిగినానంటే దుబ్బాక పాత శాల పెట్టిన చదువు, ఆ భిక్షనే కారణమన్నారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చి హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. దుబ్బాక రింగు రోడ్డుకు వెంటనే సర్వే చేయించి దాన్ని కూడా చేసుకుందామన్నారు. దుబ్బాక తలరాతను మార్చే ఎన్నిక జరుగుతున్నదని, ఒకసారి ఆలోచించి జాగ్రత్తగా ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. మన నెత్తిమీద కుండలాగ మల్లన్నసాగర్ ఉందని, దుబ్బాక నియోజకవర్గంలోని 1,75,000 ఎకరాలకు బ్రహ్మాండంగా సాగునీరు అందుతున్నట్లు తెలిపారు.

*– సిద్దిపేట(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 26*

దుబ్బాక ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన జనం

